

సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కోటిరెడ్డి తదితరులు

వయస్సు ఒక నంబర్ మాత్రమే..

ఎర్రగడ్డ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వయస్సు అనేది ఒక నంబరు మాత్రమే అని మనసుకు అది వర్తించదని, నిరంతరం వ్యాయామం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సీనియర్ సిటిజన్లు లయన్ పీసీ ఓబుల్ రెడ్డి, లయన్ జీవీ రమణారెడ్డి అన్నారు. ఆదివారం మోతీనగర్‌లో డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు అయిన సీనియర్ సిటిజన్లు పీసీ ఓబుల్ రెడ్డి, జీవీ రమణ రెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మేమిద్దరం 80 సంవత్సరాలు పైబడి ఉన్నామని, ఈ వయస్సులో కూడా ఇంత ఆరోగ్యంగా ఉన్నామంటే ప్రతిరోజు క్రమం తప్పకుండా నడక, వ్యాయామం చేయడమే కారణమని అన్నారు. వాటితో పాటు లయన్స్ క్లబ్ ద్వారా ఏదో ఒక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్నేహితులతో ఆనందంగా నవ్వుతూ జీవితాన్ని గడపడమే కారణమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు ఓబుల్ రెడ్డి, రమణారెడ్డిలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ఆరోగ్యంగా ఉండడానికి వారు సూచించిన నియమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మోతీనగర్ సొసైటీ అధ్యక్షుడు లయన్ ఎన్.అంజిరెడ్డి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ లయన్ అన్నం కోటిరెడ్డి, సభ్యులు బ్రహ్మారెడ్డి, రమేష్, కుటుంబరావు, చల్లప్ప, వెంకటరమణ, ఎస్ఎన్ భైరెడ్డి, పలువురు సిటిజన్సు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని రేణుకా చౌదరి నివాసంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఎంపీ అభిషేక్ సింఘ్వీని సన్మానించిన కాంగ్రెస్ నేతలు. కార్యక్రమంలో కేశవరావు, కంట్రీక్లబ్ ఛైర్మన్, ఎండీ రాజీవ్‌రెడ్డి తదితరులు.
-బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



కొత్త కార్యవర్గంతో ఆలిండియా అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా, తెలంగాణ అధ్యక్షుడు ముస్తాక్ హుస్సేన్ తదితరులు

ఆలిండియా షియా సివిల్ కౌన్సిల్ తెలంగాణ కార్యవర్గం

ఖైరతాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆలిండియా షియా సివిల్ కౌన్సిల్ తెలంగాణ విభాగానికి కొత్త కార్యవర్గం ఏర్పాటయింది. ఆదివారం లక్డీకాపూల్‌లో జరిగిన సమావేశంలో ఆలిండియా అధ్యక్షుడు హిదాయత్ అలీ మిర్జా తెలంగాణకు కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ముస్తాక్ హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హిదాయత్ అలీ మిర్జా మాట్లాడుతూ తెలంగాణలో షియా ముస్లింలకు ఉన్నసమస్యలపై తమ కౌన్సిల్ పని చేస్తుందని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కొత్తగా నియమితులైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.



హిమబిందుకు పురస్కారాన్ని బహూకరిస్తున్న అతిథులు

ప్రతిభకు గుర్తింపుగా పురస్కారాలు

చిక్కడపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పురస్కారాలను ప్రతిభకు గుర్తింపుగా ఇస్తారని ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. రసమయి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం త్యాగరాయ గానసభలో రఘుపతి వెంకయ్య అవార్డుగ్రహీత డా. సాలూరి రాజేశ్వరరావు 102వ జయంతి నిర్వహించారు. నాలుగు దశాబ్దాలకు పైగా సంగీత రంగంలో విశేషమైన కృషి చేస్తున్న స్వరకర్తలకు, గాయనీగాయకులకు సాలూరి సంగీత పురస్కారాలను ప్రదానం చేశారు. కొప్పుల ప్రవీణ్, చింతలపాటి మూర్తి, శీలం రమణ, సౌమ్య వారణాసి, హిమబిందుకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, నిర్వాహకులు ఎంకే రాము, ఎంకేఆర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని స్వీపర్ మృతి

బర్కత్‌పుర, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటలో నివసిస్తున్న రాములు(65) ఉస్మానియా ఆస్పత్రిలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మలక్‌పేట - డబీర్‌పుర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తు తెలియని ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైన ఘటన గోపాలపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఔట్ గేట్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని వృద్ధుడు చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో ఇరువర్గాల ఘర్షణ

● నలుగురిపై కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు

జవహర్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో యువకులు పరస్పరం దాడి చేసుకున్న ఘటనలో జవహర్‌నగర్ పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం..కార్పొరేషన్ పరిధిలోని నందమూరి నగర్‌లో నివాసం ఉంటున్న మాజీ వార్డు సభ్యులు గజ్జెల రాంచందర్ కుమారుడు ఉదయ్,అదే కాలనీకి చెందిన మనోజ్‌తో గొడవ పడ్డారు. స్థానికుడు ప్రశాంత్ సర్దిచెప్పి వారిని ఇళ్లకు పంపించారు. శనివారం అర్ధరాత్రి పానుగంటి మనోజ్ తన మిత్రులతో కలిసి ప్రశాంత్ ఇంటి గేటు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి ప్రశాంత్‌పై దాడిచేశారు. అతడ్ని అక్కడినుంచి ఎత్తుకువెళ్లి వేరే గదిలో బంధించి కారంపొడి చల్లి దాడిచేశారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే గేటుతో నరకయాతన

● పట్టించుకోని ప్రజాప్రతినిధులు
● ప్రత్యామ్నాయం ఉన్నా పరిష్కారం చూపని వైనం
● ఖైరతాబాద్ రైల్వే గేటుతో బాధలు తీరేదెన్నడో: వాహనదారులు



ఖైరతాబాద్‌లో రైల్వేగేటు వేసినప్పుడు నిలిచిన వాహనాలు



పాత రైల్ అండర్ వే పక్కనుంచి చంటిపాపతో వెళ్తున్న ఓ కుటుంబం

ఖైరతాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నేటి యాంత్రిక జీవనంలో ప్రతి నిమిషాన్ని వినియోగించాలనే తాపత్రయంతో ఉరుకులు, పరుగులతో జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్ రైల్వే గేటుతో నగర వాసులు నరకయాతన పడుతున్నారు. తొందరగా వెళ్లాలని బయలుదేరగా మధ్యలో రైల్వే గేటు పడడంతో ఒక్కోసారి 20 నిమిషాల నుంచి 25 నిమిషాల వరకు గేటు పడడంతో అసహనం వ్యక్తం చేస్తూ చేసేది లేక గేటు వద్ద నిరీక్షిస్తున్నారు. దశాబ్దాల కాలంగా ఇదే పరిస్థితి ఉన్నా ఇక్కడి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాన్నైనా తెరిచే ఏర్పాట్లు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాహనదారులు, స్థానికులు మండిపడుతున్నారు.

ప్రతిరోజూ 60కి పైగా రైళ్ల రాకపోకలు..

ఖైరతాబాద్ రైల్వే గేటు హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉండడంతో అక్కడి నుంచి వెళ్లాల్సిన, అక్కడకు రావాల్సిన ప్రతి రైలు ఖైరతాబాద్ మీదుగానే ప్రయాణించాల్సిన పరిస్థితి. దీంతో ఖైరతాబాద్ రైల్వే గేటు గుండా ప్రతిరోజూ 13 దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లు, 8 స్పెషల్ రైళ్లు, మరో 18 ఎంఎంటీఎస్, రిపేర్లకోసం వినియోగించే ప్రత్యేక ఇంజన్లు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. దాదాపు ఈ మార్గంలో ప్రతిరోజూ 60 నుంచి 65 రైళ్లు రాకపోకలు కొనసాస్తుంటాయి. దీంతో రైలు గేటును 20 నుంచి 30 నిమిషాల పాటు వేయాల్సి వస్తోంది. గేటు పడినప్పుడు వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయి.

నిరుపయోగంగా పాత రైల్ అండర్ వే

రైల్వే గేటుకు సమీపంలో ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గతంలో స్థానికులు వినియోగించిన రైల్ అండర్ వే ఇప్పటికీ అలాగే ఉన్నా అది చెత్తా, చెదారం, వ్యర్థాలతో మూసుకుపోయింది. దాన్ని కొందరు కావాలనే వినియోగించకుండా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అండర్ వే పక్కనుంచి స్థానికులు చాలా మంది పట్టాల మీదుగా నడుచుకుంటూ వెళ్తున్నారు. రైల్ అండర్ వే పునరుద్ధరించేందుకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తీవ్ర ప్రయత్నం చేసినా విద్యుత్ శాఖకు చెందిన భారీ కేబుళ్లు, ట్రాఫిక్ సిగ్నళ్లకు చెందిన కేబుళ్లు ఉండడంతో పని మధ్యలో నిలిచిపోయింది.

ఈ విషయమై కేంద్ర మంత్రి గా ఉన్న సికింద్రాబాద్ ఎంపీకి, ఖైరతాబాద్ ఎమ్మెల్యేకు పలువురు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఈ పనులు ఎంపీతో జరిగే అవకాశం ఉన్నా ఆయన పట్టించుకోకపోవడంతో ఖైరతాబాద్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అండర్ వే పునరుద్ధరణ పనులు చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు. రైల్వే శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు రైల్వే గేటుతో ఇబ్బందులు లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రావణ దహనంలో పాల్గొన్న కాలనీ వాసులు



భూలక్ష్మి ఆలయంలో అయోధ్య రాముడి ధనస్సును సందర్శించిన సినీ నటుడు సుమన్, ఆలయ ధర్మకర్త విశాల్ సుధాం తదితరులు

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సనత్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి దసరా పండగ సందర్భంగా సనత్‌నగర్ హనుమాన్ ఆలయం, దాసారం బస్తీలో నిర్వహించిన దసరా వేడుకలు, రావణ దహనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జమ్మిచెట్టుకు పూజ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. హిందువులు జరుపుకునే ప్రతి పండగకు ఓ చరిత్ర ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రావణదహనాన్ని వీక్షించేందుకు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, రాకేష్, కుమార్ వీరేష్ పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య దసరా వేడుకలు..

ఖైరతాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విజయదశమి వేడుకలు ఖైరతాబాద్, చింతలబస్తీ ప్రాంతాల్లో వైభవంగా జరిగాయి. ఖైరతాబాద్ హనుమాన్ వ్యాయామశాలలో మాజీ కార్పొరేటర్ జి.కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వందలాది మంది రావణ దహన కార్యక్రమాన్ని వీక్షించారు. ఖైరతాబాద్ ఓల్డ్ సీబీ క్వార్టర్స్ సర్కిల్ వద్ద వైట్ రోజ్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన రావణ దహనంలో కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు.

చింతల బస్తీ రాంలీలా మైదానంలో..

విజయదశమికి గొప్ప ప్రాశస్త్యమున్నదని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు అన్నారు. చింతలబస్తీ రాంలీలా మైదానంలో ఆదివారం రావణదహన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఇందులో రకరకాల బాణాసంచాను కాల్చి సందర్శకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేశారు. రామలక్ష్మణ హనుమంతుని వేషధారులు వందలాది మంది భక్తుల మధ్య నుంచి వెళ్లి రావణ దహనం చేశారు. నాయకులు మనోహర్‌బాబు, మహేందర్‌బాబు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి ధనస్సును దర్శించుకున్న సినీ నటుడు సుమన్..

బేగంపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడి కోసం తయారు చేయించిన ధనస్సు, విల్లును భక్తుల సందర్శన కోసం బేగంపేటలోని ప్రకాశ్‌నగర్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని భూలక్ష్మి ఆలయంలో ఉంచారు. ఈ ధనస్సు, విల్లులను సినీ నటుడు సుమన్, కాంగ్రెస్ నేత సత్యం శ్రీరంగం, బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య తదితరులు దర్శించుకున్నారు. రెండు రోజులుగా సుమారు 1500లకు పైగా భక్తులు దర్శించారని ఆలయ ధర్మకర్త విశాల్ సుధాం తెలిపారు.



కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మంత్రి దామోదర రాజ నర్సింహ, ఆలయ ధర్మకర్త చెక్కల సుభాష్ ముదిరాజ్



టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ
-బేగంపేట, ఆంధ్రజ్యోతి



వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



ఎంబీటీ నగర్ స్వయంభూ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో రావణ దహనంలో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



రాంలీలా మైదానంలో రామలక్ష్మణ హనుమంతుల వేషధారులతో ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్



ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన దుర్గామాత నిమజ్జన దృశ్యం



రహ్మత్‌నగర్ ఔట్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన రావణ దహనంలో పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



బోరబండలో ఏర్పాటు చేసిన రావణ దహనంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ తదితరులు



దుర్గామాతకు అలంకరించిన ముక్కు పుడకను రూ.52,000కు వేలం పాటలో సొంతం చేసుకున్న ఎర్రగడ్డలోని జనప్రియ అపార్ట్‌మెంట్ వాసులు



ఎర్రగడ్డలోని పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ రాధారెడ్డి తదితరులు



ఇందిరానగర్ రోడ్ నం.2లోని కట్టమైసమ్మ గ్రౌండ్‌లో రావణ దహనంలో కార్పొరేటర్ విజయారెడ్డి



ఖైరతాబాద్ ఓల్డ్ సీబీబీ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన రావణ దహనంలో యూత్ సభ్యులు



ఎమ్మెల్యే కాలనీలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి నివాసంలో సాయినామ సంకీర్తన పూజలు



జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దాండియా ఆటలతో సందడి చేసిన యువతులు

నిమ్స్‌లో సిద్ధమవుతున్న స్లీప్ ల్యాబ్

నిద్రలేమి, గురక, ఇతర శ్వాసకోశ, స్లీప్ అప్నియా నిర్ధారణ
● బాధితులకు 24 గంటలపాటు పరీక్షలు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌లో అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ల్యాబ్ సిద్ధమవుతోంది. శ్వాసకోశ సంబంధిత సమస్యలను గుర్తించి చికిత్సలు అందించేందుకు ఈ ల్యాబ్‌ను రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఓ రోగి సహాయకుడు ఇచ్చిన విరాళాలతో ఈ ల్యాబ్‌ను మరింత ఆధునికీకరించి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌లో బాధితులకు పరీక్షలు చేయడానికి అవసరమైన బ్రాంకోస్కోపీ, సీపాప్ తదితర పరికరాలను కొనుగోలు చేశారు. నిద్రలేమి, గురక, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి నిమ్స్ స్లీప్ ల్యాబ్‌లో పరీక్షలు చేయనున్నారు.

స్లీప్ అప్నియాను టైప్1, 2, 3గా విభజించి..

గురక సమస్యను నిర్ధారించడానికి ఆస్పత్రిలో 24 గంటల పాటు ఉండాల్సి వస్తుంది. రోగికి 24 గంటల పాటు స్లీప్ ల్యాబ్‌లో నిద్రలో అతని అవయవాల పనితీరు, గుండె స్పందనలు, ఊపిరితిత్తులు, మెదడు కార్యకలాపాలు, శ్వాస విధానాలు, చేయి, కాలు కదలికలు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను నిర్ధారిస్తారని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు. ఈ పరీక్షలను పాలిసోమ్నోగ్రఫిగా వ్యవహరిస్తామన్నారు. సమస్య తీవ్రత ఆధారంగా స్లీప్ అప్నియా టైప్1, 2, 3గా విభజించి విశ్లేషిస్తారని చెప్పారు. నిద్రపోతున్న సమయంలో గంటలో 5 నుంచి 20 సార్లు శ్వాస ఆగిపోతే దాన్ని మైల్డ్ గ్రేడ్‌గా భావిస్తామని, అలాగే గంటకు 20 నుంచి 40 సార్లు ఆగిపోతే దాన్ని మోడరేట్ గ్రేడ్‌గా లెక్కిస్తామని, తరువాత గంటకు 40 నుంచి 60 సార్లు అంతకన్నా ఎక్కువ సార్లు ఆగిపోతే దాన్ని సీవియర్ గ్రేడ్ స్లీప్ అప్నియాగా పరిగణించి పరిస్థితిని తీవ్రంగా భావిస్తామని వైద్యులు వివరించారు.

పదిమందిలో ముగ్గురికి..

శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వచ్చే ప్రతి పది మందిలో ముగ్గురు తప్పనిసరిగా స్లీప్ అప్నీయా బాధితులుంటున్నారని వైద్యులు తెలిపారు. పిల్లలు, పెద్దలు అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారని ఇది స్లీప్ అప్నియాకు దారితీస్తుందన్నారు. గురక సమయంలో కొన్ని క్షణాలు శ్వాస ఆగిపోతుందని, ఈ సమయంలో ఆక్సిజన్ అందకపోడం, గుండెస్పందనలో తేడాలు రావడం, బీపీ పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నవుతున్నాయన్నారు. స్లీప్ అప్నియా పరీక్ష ద్వారా నిర్ధారణ జరిగిన తర్వాత ఏమైనా లోపాలు ఉంటే వాటికి దశల వారీగా చికిత్సలు అందిస్తారు. పరీక్ష ఫలితాల ఆధారంగా రోగికి అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు, అందిస్తామని తెలిపారు. శ్వాసనాళాల్లో అడ్డంకులు ఉంటే శస్త్రచికిత్సతో తొలగించడం, మరికొందరిలో జీవనశైలిలో మార్పులకు సంబంధించి సూచనలు సలహాలు అందిస్తామని వైద్యులు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

● టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

బేగంపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌ను సనత్‌నగర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం చర్చించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ కోట నీలిమ

సాయిబాబాకు లక్ష పుష్పార్చన


సాయిబాబా 108వ మహా సమాధి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా భక్త సమాజంలోని బాబాను భక్తులు దర్శించుకొని లక్ష పుష్పార్చన చేసిన దృశ్యం (రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి)

సైబర్ నేరాలపై సీ-డాక్ ప్రత్యేక వెబ్ పోస్టర్

కొత్తపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కమ్యూనికేషన్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగం వారి సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్) హైదరాబాద్ శాఖ ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (ఐఎస్ఈఏ) నిపుణులు సైబర్ నేరాలపై రూపొందించిన మహిషాసుర మర్దిని సూచనల పోస్టర్‌ను విడుదల చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం సీ డాక్ తక్కువ నిడివి వీడియోలతో పాటు, పోస్టర్లనూ ప్రతిరోజూ విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలో సీ-డాక్ సీనియర్ డైరెక్టర్ సీహెచ్ఏఎస్ మూర్తి ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. అందరికీ సులభంగా అర్థమయ్యేలా పోస్టర్లను రూపొందించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు వెబ్ పోస్టర్లను విడుదల చేయడంతో నెటిజన్లు సీ డాక్, ఐఎస్ఈఏలను అభినందిస్తున్నారు.



సీ-డాక్ ఐఎస్ఈఏ రూపొందించిన మహిషాసుర మర్దిని సూచనల వెబ్ పోస్టర్


సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కోటిరెడ్డి తదితరులు

వయస్సు ఒక నంబర్ మాత్రమే

ఎర్రగడ్డ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వయస్సు అనేది ఒక నంబరు మాత్రమే అని మనస్సుకు అది వర్తించదని, నిరంతరం వ్యాయామం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సీనియర్ సిటిజన్లు లయన్ పీసీ ఓబుల్ రెడ్డి, లయన్ జీవీ రమణారెడ్డి అన్నారు. ఆదివారం మోతీనగర్‌లో డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు అయిన సీనియర్ సిటిజన్లు పీసీ ఓబుల్ రెడ్డి, జీవీ రమణ రెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మేమిద్దరం 80 సంవత్సరాలు పైబడి ఉన్నామని, ఈ వయస్సులో కూడా ఇంత ఆరోగ్యంగా ఉన్నామంటే ప్రతిరోజు క్రమం తప్పకుండా నడక, వ్యాయామం చేయడమే కారణమని అన్నారు. వాటితో పాటు లయన్స్ క్లబ్ ద్వారా ఏదో ఒక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్నేహితులతో ఆనందంగా నవ్వుతూ జీవితాన్ని గడపడమే కారణమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు ఓబుల్ రెడ్డి, రమణారెడ్డిలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ఆరోగ్యంగా ఉండడానికి వారు సూచించిన నియమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మోతీనగర్ సొసైటీ అధ్యక్షుడు లయన్ ఎన్.అంజిరెడ్డి, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ లయన్ అన్నం కోటిరెడ్డి, సభ్యులు బ్రహ్మారెడ్డి, రమేష్, కుటుంబరావు, చల్లప్ప, వెంకటరమణ, పలువురు సిటిజన్లు పాల్గొన్నారు.

రాత్రయితే అంధకారమే!

● అడ్డగుట్టలో రెండు నెలలుగా వెలగని వీధి దీపాలు
● ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

అడ్డగుట్ట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలోని అడ్డగుట్ట చౌరస్తాలోని ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న వీధి దీపాలు రెండు మూడు నెలలుగా వెలగక పోవడంతో రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వీధి దీపాలు పని చేయకపోవడంతో పక్కనే ఉన్న చిన్న బస్తీ ప్రజలకు కూడా అవస్థలు తప్పడం లేదు. ఇదే విషయంపై దాదాపు నాలుగైదు సార్లు మారేడు పల్లి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని శ్రీకాంత్ అనే స్థానికుడు వాపోయాడు. ఇదే విషయమై పలుసార్లు మారేడుపల్లి విద్యుత్ కార్యాలయానికి వెళ్లినా ఎవరు పట్టించుకోవడం లేదని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మికి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. వెంటనే అడ్డగుట్ట చౌరస్తాలో పని చేయని వీధి దీపాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


మద్యం మత్తులో ఇరువర్గాల ఘర్షణ

● నలుగురిపై కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు

జవహర్‌నగర్, అక్టోబరు, 13(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో యువకులు పరస్పరం దాడి చేసుకున్న ఘటనలో జవహర్‌నగర్ పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం..కార్పొరేషన్ పరిధిలోని నందమూరి నగర్‌లో నివాసం ఉంటున్న మాజీ వార్డు సభ్యులు గజ్జెల రాంచందర్ కుమారుడు ఉదయ్,అదే కాలనీకి చెందిన మనోజ్‌తో గొడవ పడ్డారు. స్థానికుడు ప్రశాంత్ సర్ది చెప్పి వారిని ఇళ్లకు పంపించారు. శనివారం అర్ధరాత్రి పానుగంటి మనోజ్ తన మిత్రులతో కలిసి ప్రశాంత్ ఇంటి గేటు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి ప్రశాంత్‌పై దాడిచేశారు. అతడ్ని అక్కడినుంచి ఎత్తుకువెళ్లి వేరే గదిలో బంధించి కారంపొడి చల్లి దాడిచేశారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తు తెలియని ఓ వృద్ధుడి మృతదేహం లభ్యమైన ఘటన గోపాలపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. గోపాలపురం ఠాణా ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఔట్ గేట్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని 60 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే వెంటనే గోపాలపురం పోలీసుకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం

లష్కర్‌లో ఘనంగా దసరా వేడుకలు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయ దశమి వేడుకలు లష్కర్‌లో ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ప్రజలు దసరాను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తమకు అంతా శుభం చేకూర్చాలంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయుధపూజ, వాహనపూజలు చేశారు. సాయంత్రం పలుచోట్ల రావణ దహనం కార్యక్రమాలను నిర్వహించారు.

- సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ల బృందం


రాజేశ్వరిదేవీ అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

బోయినపల్లిలో..

బోయినపల్లిలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు, కంటోన్మెంట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఛైర్మన్ జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు జరిగాయి. ప్రత్యేక పూజలు, రావణ దహనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్. శ్రీగణేశ్, మేడ్చల్ శాసనసభ్యుడు సీహెచ్ మల్లారెడ్డి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ మర్రి లక్ష్మణరెడ్డి, జయలక్ష్మీ గార్డెన్స్ అధినేత సామల రాఘవరెడ్డి, వీఆర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ నందకిశోర్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో...

బౌద్ధనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు శనివారం రాజరాజేశ్వరిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఛైర్మన్ కొట్ట ధరణీదర్ దంపతులు, నాయకులు పాతకోటి శ్రీనివాస్ తదితరులు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. చిన్నారుల వేదపారాయణం భక్తులను ఆకర్షించింది. మధురానగర్ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో కలశా ఉద్వాసన, ఖడ్గపూజ, శిఖరాభిషేకం, జమ్మి పూజ నిర్వహించారు. ఈవేడుకల్లో ఆలయ ఛైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు. జైభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అమ్మవారి బంగారు ముక్కుపుడకను ఢిల్లీకి చెందిన స్వప్నబాల్‌రెడ్డి దంపతులు 51,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు. వేడుకల్లో కమిటీ సభ్యులు శైలేందర్, అంజనేయులు, రాజేశ్వర్, రాజుసాగర్ తదితరులు పాల్గొన్నారు. చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయఛైర్మన్ గుంటికృష్ణ, సభ్యుడు దేవా వారిని ఘనంగా సత్కరించారు. బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, సీతాఫల్ మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు తదితరులు పలు ఆలయాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

తుకారాంగేట్‌లో...

తుకారాంగేట్‌లోని పహాడీ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో దసరా రోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు దాదాపు పది వేల మంది మహిళలతో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి భోజన సదుపాయం కల్పించామని ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ నక్కా మధు తెలిపారు. సీతాఫల్‌మండి మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్ రావణ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు.


పహాడీ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో కోలాటం ఆడుతున్న మహిళలు


తిరుమలగిరి భవ్యాస్ అలంక్రిత మెడోస్ కాలనీలో అధ్యక్షుడు నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చక్రధర్, సురేందర్, మదన్, మల్లారావ్, వినయ్ కుమార్ తదితరులు


బోయిన్‌పల్లిలో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎన్.శ్రీగణేశ్, మల్లారెడ్డి, జంపన తదితరులు


పహాడీ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రావణాసురుడికి నిప్పంటిస్తున్న ఆదం విజయ్ కుమార్


కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో జరిగిన రావణ దహనం


వేదపారాయణం చేస్తున్న చిన్నారులు


బొల్లారం డౌటన్ బజార్, బొల్లారం, లక్డావాలలో టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ కె.నరసింహన్ ఆధ్వర్యంలో రావణ దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్, బాల్‌రాజ్, రషీద్, నవీన్ రాజ్, గాంధీ, తరుణ్ పాల్గొన్నారు.


శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని విజయదశమి అనంతరం సంజీవయ్య పార్క్ వద్ద గల బేబీ పాండ్‌లో నిమజ్జనం చేస్తున్న దృశ్యం


దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న కనకదుర్గ ఆలయ ఛైర్మన్ కొట్ట దరణీధర్ తదితరులు



దసరా ఉత్సవాల సందర్భంగా బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో రావణ దహనం, హాజరైన స్థానికులు

అమ్మవారి ముక్కుపుడకను పాడుకున్న స్వప్నబాల్‌రెడ్డి తదితరులు



దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణిని సత్కరించిన నాయకులు

ఘనంగా ఆచార్య కేసరి హనుమాన్ శత జయంతి ఉత్సవాలు

రాంగోపాల్‌పేట్, అక్టోబర్ 13 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడమీ, పికెట్ గాంధీయన్ హైస్కూల్, చిన్మయ్ స్పిరుచ్వల్ సైన్స్ అకాడమీ (సీఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో డాక్టర్ ఆచార్య కేసరి హనుమాన్ శత జయంతి వేడుకలను సికింద్రాబాద్‌లోని హర్యాణా భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్మయ స్పిరుచ్వల్ సైన్స్ అకాడమీ డైరెక్టర్ ఆచార్య సత్యమూర్తి మాట్లాడుతూ.... కేసరి హనుమాన్ తనను ఏ విధంగా మామూలు స్థాయి నుంచి ఉన్నత స్థాయి మనిషిగా తీర్చి దిద్దారో వివరిస్తూ తనకు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి శ్రీరామ ప్రసాద్ మాట్లాడుతూ.... ఆచార్య కేసరి హనుమాన్ సేవలను, ఆయన గొప్పతనాన్ని వివరించారు. అమెరికా నుంచి వచ్చిన కేసరి హనుమాన్ చిన్న కుమార్తె ప్రశాంత లక్ష్మి మాట్లాడుతూ... తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి పదేళ్ల క్రితం అమెరికాలో కేసరి సత్సంగ్ మొదలు పెట్టామని, మూడేళ్ల నుంచి చిన్న పిల్లలకు బాలానందం కూడా నడిపిస్తున్నానని అన్నారు. అంతకు ముందు ఆచార్య కేసరి హనుమాన్ జీవిత చరిత్ర ఆధారంగా ప్రదర్శించిన బుర్రకథ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా 68 సంవత్సరాలుగా సత్సంగానికి సేవలం దిస్తున్న ఎంతో మంది సత్సంగ్ సభ్యులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో 68 సంవత్సరాలుగా చిన్మయ స్పిరుచ్వల్ సైన్స్ అకాడమీకి వివిధ రకాలుగా సేవలు అందజేసిన పోషకులు ముఖ్యంగా లక్ష్మీనారాయణ సంతువాల్, మహేంద్రకుమార్ అగర్వాల్, పారిశ్రామికవేత్త సురేష్ సింఘాల్, సందీప్ అగర్వాల్, రాజేష్ అగర్వాల్, సీఎస్ఎస్ఏ అధ్యక్షుడు బీపీ సింఘాల్, ప్రధాన కార్యదర్శి, గాంధీయన్ హైస్కూల్ ఛైర్మన్ డాక్టర్ ఆనందప్రభు, కోశాధికారి ఇందిరా రాణి, కన్యాకుమారితో పాటు పెద్ద ఎత్తున కేసరీ హనుమాన్ అభిమానులు పాల్గొన్నారు.


సత్సంగ్ సభ్యులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు


అమ్మవారికి అలంకరించిన బంగారు నెక్లెస్


దాత కృష్ణ దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అమ్మవారికి బంగారు నెక్లెస్ సమర్పణ

అడ్డగుట్ట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్‌లోని ఇందిరాలక్ష్మీనగర్ బస్తీలో అతిపెద్ద ఆలయంగా పేరున్న మహాకాళి అమ్మవారికి కృష్ణ దంపతులు అత్యంత ఖరీదైన బంగారు నెక్లెస్‌ను కానుకగా సమర్పించారు. నెక్లెస్‌ను వారు ఆలయ ట్రస్ట్ సభ్యులకు అందజేసి అమ్మవారికి అలంకరించారు. అమ్మవారికి ఖరీదైన నక్లెస్‌ను బహూకరించినందుకు ఆలయ కమిటీ సభ్యులు దాతలు కృష్ణ, శ్రావ్య, లోకేష్ ప్రసాద్‌లను ఆదివారం ఘనంగా సన్మానించారు. దాత దంపతులకు ఇందిరాలక్ష్మీనగర్ బస్తీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.


కట్టమైసమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ, ఆలయ ధర్మకర్త చెక్కల సుభాష్ ముదిరాజ్ తదితరులు

శ్రీరాముడి ధనస్సును దర్శించుకున్న సినీ నటుడు సుమన్

బేగంపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడి కోసం తయారు చేయించిన ధనస్సు, విల్లును దసరా సందర్భంగా భక్తుల సందర్శన కోసం బేగంపేట ప్రకాశ్ నగర్‌లోని శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని భూలక్ష్మీ ఆలయంలో ఉంచారు. వీటిని సినీ నటుడు సుమన్, కాంగ్రెస్ నేత సత్యం శ్రీరంగం, బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య తదితరులు దర్శించుకున్నారు. గత రెండు రోజుల్లో సుమారు 15 వందల మంది భక్తులు అయోధ్య రాముడి ధనుస్సు, విల్లును దర్శించుకున్నారని ఆలయ ధర్మకర్త విశాల్ సుధాం తెలిపారు.




సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు చెబుతున్న బీఆర్ఎస్ నేత టి. శ్రీహరి తదితరులు

చెడుపై మంచి విజయానికి సంకేతమే దసరా : ఎమ్మెల్యే తలసాని

సతన్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా పండుగ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తల సాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి దసరా పండుగ సందర్భంగా సనత్‌నగర్ హను మాన్ ఆలయం, దాసారం బస్తీలో నిర్వహించిన దసరా వేడుకలు, రావణ దహనం కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జమ్మి చెట్టుకు పూజ చేసి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. రావణ దహనాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో కాలనీలవాసులు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, రాకేష్, కుమార్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.


దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని తదితరులు


రావణ దహనంలో పాల్గొన్న కాలనీ వాసులు


బ్లేజర్స్‌ను ఆవిష్కరిస్తున్న అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజర్ జార్జ్‌ఫ్రాన్సిస్

అల్వాల్‌లో మిస్టర్ అండ్ మిసెస్ పోటీలు

అల్వాల్, అక్టోబర్13 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ ఎంఆర్ కృష్ణ గ్రౌండ్‌లో నవంబర్ 9, 10 వ తేదీలలో 38వ మిస్టర్ అండ్ మిసెస్ సౌత్ ఇండియా సీకేఆర్ క్లాసిక్ 2024 ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్స్ తో పాటు బ్లేజర్స్‌ను అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ నవీన్ రాజ్, సెక్రటరీ, ఆర్గనైజర్ జార్జ్‌ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో సిద్ధమవుతున్న స్లీప్ ల్యాబ్

నిద్రలేమి, గురక, శ్వాసకోశ, స్లీప్ అప్నియా నిర్ధారణ

● బాధితులకు 24 గంటలపాటు పరీక్షలు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌లో అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ల్యాబ్ సిద్ధమవుతోంది. శ్వాసకోశ సంబంధిత సమస్యలను గుర్తించి చికిత్సలు అందించేందుకు ఈ ల్యాబ్‌ను రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఓ రోగి సహాయకుడు ఇచ్చిన విరాళాలతో ఈ ల్యాబ్‌ను మరింత ఆధునికీకరించి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేశారు. ల్యాబ్‌లో బాధితులకు పరీక్షలు చేయడానికి అవసరమైన బ్రాంకోస్కోపీ, సీపాప్ తదితర పరికరాలను కొనుగోలు చేశారు. నిద్రలేమి, గురక, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి నిమ్స్ స్లీప్ ల్యాబ్‌లో పరీక్షలు చేయనున్నారు.

స్లీప్ అప్నియాను టైప్1, 2, 3గా విభజించి..

గురక సమస్యను నిర్ధారించడానికి ఆస్పత్రిలో 24 గంటలు ఉండాల్సి వస్తుంది. రోగికి 24 గంటల పాటు స్లీప్ ల్యాబ్‌లో నిద్రలో అతడి అవయవాల పనితీరు, గుండె స్పందనలు, ఊపిరితిత్తులు, మెదడు కార్యకలాపాలు, శ్వాస విధానాలు, చేయి, కాలు కదలికలు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను నిర్ధారిస్తారని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు. ఈ పరీక్షలను పాలిసోమ్నోగ్రఫిగా వ్యవహరిస్తామన్నారు. సమస్య తీవ్రత ఆధారంగా స్లీప్ అప్నియా టైప్ 1, 2, 3గా విభజించి విశ్లేషిస్తారని చెప్పారు. నిద్రపోతున్న సమయంలో గంటలో 5 నుంచి 20 సార్లు శ్వాస ఆగిపోతే దాన్ని మైల్డ్ గ్రేడ్‌గా భావిస్తామని, అలాగే గంటకు 20 నుంచి 40 సార్లు ఆగిపోతే దాన్ని మోడరేట్ గ్రేడ్‌గా లెక్కిస్తామని, తరువాత గంటకు 40 నుంచి 60 సార్లు అంతకన్నా ఎక్కువసార్లు ఆగిపోతే దాన్ని సీవియర్ గ్రేడ్ స్లీప్ అప్నియాగా పరిగణించి పరిస్థితిని తీవ్రంగా భావిస్తామని వైద్యులు వివరించారు.

పదిమందిలో ముగ్గురికి..

శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వచ్చే ప్రతి పది మందిలో ముగ్గురు తప్పనిసరిగా స్లీప్ అప్నియా బాధితులుంటున్నారని వైద్యులు తెలిపారు. పిల్లలు, పెద్దలు అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారని ఇది స్లీప్ అప్నియాకు దారితీస్తుందన్నారు. గురక సమయంలో కొన్ని క్షణాలు శ్వాస ఆగిపోతుందని, ఈ సమయంలో ఆక్సిజన్ అందకపోడం, గుండెస్పందనలో తేడాలు రావడం, బీపీ పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నవుతున్నాయన్నారు. స్లీప్ అప్నియా పరీక్ష ద్వారా నిర్ధారణ జరిగిన తర్వాత ఏమైనా లోపాలు ఉంటే వాటికి దశల వారీగా చికిత్సలు అందిస్తారు. పరీక్ష ఫలితాల ఆధారంగా రోగికి అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు, అందిస్తామని తెలిపారు. శ్వాసనాళాల్లో అడ్డంకులు ఉంటే శస్త్రచికిత్సతో తొలగించడం, మరికొందరిలో జీవనశైలిలో మార్పులకు సంబంధించి సూచనలు సలహాలు అందిస్తామని వైద్యులు తెలిపారు.